క్లుప్తంగా

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

సెబ్ సీఐ కాత్యాయిని



కంచికచర్ల: మత్తు పదార్థాల వాడకం వల్ల విలువైన జీవితం నాశనం అవుతుందని, ప్రతి ఒక్కరూ వాటికి దూరంగా ఉండాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ కె.కాత్యాయని సూచించారు. మండలంలోని చెవిటికల్లు ఎంపీయూపీ స్కూల్‌లో 'మత్తు పదార్థాల వాడకం – వాటి అనర్థాలు'పై బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు సెబ్ సీఐ కాత్యాయని మాట్లాడుతూ.. డ్రగ్స్, మత్తు పదార్థాలు, మద్యం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. లేకపోతే భవిష్యత్ అంధకారం అవుతుందని హెచ్చరించారు. సర్పంచి బుడ్డి విజయలక్ష్మి, వైఎస్ ఎంపీపీ వెలగలేటి మాధవి, నాయకులు వెలగలేటి బాబు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



అనిగండ్లపాడు(పెనుగంచిప్రోలు): అర్హులు అందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అనిగండ్లపాడు సర్పంచ్ బి.జ్యోతిబ్రహ్మం సూచించారు. గ్రామానికి చెందిన ఇంజమూడి నాగేశ్వరి మరణించటంతో వైఎస్సార్ బీమా కింద మంజూరైన రూ.లక్షను ఆమె కుటుంబ సభ్యులకు బుధవారం స్థానిక సచివాలయంలో అందజేశారు. గ్రామ కార్యదర్శి హలీమ్, వైఎస్సార్ సీపీ నాయకులు దోసపాటి దానయ్య, పాలాది వెంకటరమణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు మంచి చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు

ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

నందిగామ: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక నిత్యం ఏదో ఒక అలజడి సృష్టించాలని చూస్తున్నాయని ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను దుయ్యబట్టారు. జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని నందిగామ మండలంలోని గ్రామాల్లో ఆయన బుధవారం ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పలువురికి మంజూరైన కొత్త పింఛన్లను పంపిణీ చేశారు. రామిరెడ్డిపల్లిలో రూ.40 లక్షలతో నిర్మించనున్న సచివాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. ఏటిపట్టు గ్రామాల్లో 85 మందికి కొత్తగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ ఉదయభాను మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమాన్ని పక్కన పెట్టి, అనుయాయులకు దోచిపెట్టడమే లక్ష్యంగా పాలన సాగించిన టీడీపీని ప్రజలు చిత్తుగా ఓడించి, వైఎస్సార్ సీపీకి అఖండ విజయాన్ని అందించారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచే అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో ప్రతిపక్షాలు దిక్కు తోచని స్థితిలో పడ్డాయన్నారు. తమకు మంచి జరుగుతుంటే ఓర్వలేని విపక్షాలకు ప్రజలు మరింతగా గుణపాఠం చెబుతారన్నారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, డైరెక్టర్ కె.రవిశంకర్, జగ్గయ్యపేట మునిసిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, సర్పంచ్ అరుణకుమారి, సొసైటీ అధ్యక్షుడు లగడపాటి వీరయ్య, నకగాల వెంకటేశ్వరరావు, రమేష్, బ్రహ్మయ్య, దేవినేని రామారావు, నాగేశ్వరరావు, వీరాంజనేయులతోపాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

సవరణ

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహన్‌రావు



కంచికచర్లలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు

కంచికచర్ల: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు అన్నారు. కంచికచర్ల చెరువుకట్ట ప్రాంతంలోని ఏడు, ఎనిమిది వార్డుల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం బుధవారం జరిగింది. తొలుత కంచలమ్మ అమ్మవారికి ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన గడప గడపకూ వెళ్లి, ప్రజలను ఆప్యాయంగా పలకరించి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, లబ్ధిదారులకు అందుతున్న తీరు, వలంటీర్ల సేవలు, సచివాలయాల ద్వారా సేవల నిర్వహణ, ఆర్బీకేల పనితీరును వివరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యలు తెలుసుకునేందుకు తమ గడపకు వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా అమలు చేస్తూ, అర్హులు అందరికీ లబ్ధి చేకూర్చుతున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు అన్నారు. అన్ని వర్గాల సంతోషం, సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. గ్రామ సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ, ఆర్బీకే సెంటర్లు, నాడు–నేడు, ఇళ్ల స్థలాల పంపిణీ, వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం, జగనన్న మోడల్ కాలనీలు, అమ్మ ఒడి, విద్యా దీవెన, ఉన్నత కులాల్లోని పేదలకు సైతం ఆర్థిక సాయం అందించడం, ఒకటో తేదీనే పింఛన్ల పంపిణీ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తమ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఎంపీపీ షేక్ బలక్‌బషీర్, జెడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి, సర్పంచి వేల్పుల సునీత, ఎంపీడీఓ బాలశంకరరావు, వైఎస్సార్ సీపీ మండల, పట్టణ కన్వీనర్లు నన్నపనేని నరసింహారావు, వేమా సురేష్‌బాబు, నాయకులు కాలవ పెదబాబు, నంబూరు పెదబాబు, నారిశెట్టి శ్రీనివాసరావు, దేవరపల్లి గురవయ్య, వంగా శ్రీనివాసరావు, గ్రంధి వెంకటేశ్వరరావు, దాసరి రాము, మాగుడుల శంకర్, శేషం వాసుబాబు, చింతా రవీంద్రనాథ్, మార్త శ్రీనివాసరావు, వేల్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్ పాసుల పంపిణీ

కంచికచర్ల: ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ ఎల్.చిట్టిబాబు సూచించారు. స్థానిక భవిత సెంటర్‌లో బ్రెయిలీ డే సందర్భంగా బుధవారం దివ్యాంగులకు బస్ పాసులు అందజేశారు. ఈ మేరకు ఎంఈఓ మాట్లాడుతూ, భవిత సెంటర్‌లో వారానికి ఒకసారి దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ చేస్తారని, తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పక తీసుకురావాలని సూచించారు. దివ్యాంగ చిన్నారులకు అవసరమైన పరికరాలను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందన్నారు. ఉపకార వేతనాలు, పింఛన్లు కూడా మంజూరుచేస్తోందని వివరించారు. హెచ్‌ఎం ప్రసాద్, ఐఈఆర్టీ ఉపాధ్యాయులు ఎం.కనకారావు, టి.చంద్రావతి, సీఆర్పీ కనకరాజు పాల్గొన్నారు.



దివ్యాంగులకు బస్‌పాసులు అందజేస్తున్న ఎంఈఓ చిట్టిబాబు

వ్యవసాయం, సహకారం రెండు కళ్లుగా పాలన

ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: వ్యవసాయం, సహకార రంగం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. సహకార రంగంలో వస్తున్న లాభాలను రైతులకు డివిడెండ్ల రూపంలో అందజేస్తున్నారని, రంగాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. స్థానిక అయ్యప్పనగర్‌లో రూ.17.75 లక్షలతో ఆధునీకరించిన 'ది కృష్ణా రైతు సేవా సహకార సంఘం' భవనం ప్రారంభోత్సవం, రైతులకు డివిడెండ్ల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఎమ్మెల్యే ఉదయభాను ముఖ్య అతిథిగా పాల్గొని భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఉదయభాను మాట్లాడుతూ.. రైతు, వ్యవసాయం బాగుంటే ఊరు, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటాయన్నారు. దీనిని గ్రహించిన వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమ పాలనలో వ్యవసాయం, రైతు సంక్షేమానికి పెద్ద పీట వేశారని తెలిపారు. వ్యవసాయం దండగ, కరెంట్ తీగలపై బట్టలు ఆరేసుకోవాలి అంటూ నాడు ఉచిత కరెంట్‌పై అవహేళన చేసిన చంద్రబాబు పాలనలో రైతులు, డ్వాక్రా మహిళలు అడుగడుగున దగాకు గురయ్యారని గుర్తుచేశారు. ఆ తరువాత ముఖ్యమంత్రిగా సేవలు అందించిన వైఎస్ రాజశేఖరరెడ్డి రైతులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు. ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు సాగు పెట్టుబడి, పంట నష్టం అదే సీజన్‌లో ఇవ్వడం, ధాన్యం కొనుగోలు డబ్బులను సకాలంలో బ్యాంక్ ఖాతాల్లో జమచేస్తూ రైతులకు భవిష్యత్‌పై భరోసా కల్పించారన్నారు.



కృష్ణా ఫార్మర్స్ సొసైటీ భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఉదయభాను తదితరులు

రుణాలు, డివిడెండ్ల పంపిణీ

జిల్లాలోని 450 సొసైటీల్లో 2,432 మంది సభ్యులతో విజయవాడ తరువాత అతి పెద్ద సొసైటీగా ఉన్న కృష్ణా ఫార్మర్స్ సొసైటీ రూ.60 కోట్ల టర్నోవర్‌తో, రూ.1.54 కోట్ల మేర లాభాల బాటలో పయనించడంతో పాటు రూ.35 లక్షల మేర రైతులకు డివిడెండ్లు పంచడం శుభపరిణామమని ఎమ్మెల్యే ఉదయభాను అన్నారు. అందుకు సొసైటీ సిబ్బంది పనితీరును అభినందించారు. అనంతరం రూ.1.03 కోట్ల రైతు నేస్తం, కర్షకమిత్ర, పంట రుణాలను రైతులకు అందజేశారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, ఏఎంసీ చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, మునిసిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, కేడీసీసీబీ డైరెక్టర్ రవిశంకర్, ఏఎంసీ డైరెక్టర్ బాలమ్మ, కృష్ణా ఫార్మర్స్ సొసైటీ అధ్యక్షుడు తూమాటి నాగేశ్వరరావు, సొసైటీ మాజీ అధ్యక్షుడు కొండయ్య, పార్టీ మండల అధ్యక్షుడు చిలుకూరి శ్రీనివాస్, ఎస్టీ విభాగం అధ్యక్షుడు బద్దూనాయక్, కౌన్సిలర్ గీతారాణి, కోఆప్షన్‌సభ్యుడు ఖాదర్‌బాబు, కేడీసీసీ డీజీఎం శ్రీనివాసరావు, ఏజీఎం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి పెద్ద పీట



నూతన పింఛన్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు తదితరులు



పెన్షన్లు అందజేస్తున్న ప్రభుత్వ విప్ ఉదయభాను తదితరులు

ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు

నందిగామ టౌన్: పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. చందర్లపాడు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వైఎస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ.. గతంలో పింఛన్ తీసుకుంటున్న వారిలో ఎవరో ఒకరు మృతి చెందితేనే కొత్త వారికి వచ్చేదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆ పరిస్థితికి స్వస్తి పలకటమే కాకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్‌లు అందిస్తున్నారని తెలిపారు. అవినీతికి తావు లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వివరించారు. పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందిస్తున్నా ప్రతిపక్ష పార్టీలు మాత్రం పథకాలు రావటం లేదని, పింఛన్‌లు తొలగిస్తున్నారని అసత్య ప్రచారాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు పన్నినా, అసత్య ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు. సర్పంచ్ కస్తాల పున్నమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ వెలగపూడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ వేల్పుల ఏశమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కందుల నాగేశ్వరరావు, నాయకులు వై.ఎస్.ఎన్.ప్రసాద్, రాయల జానకిరామయ్య, శాఖమూరు వెంకట కుమారి తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో కొత్త పింఛన్ల పంపిణీ

జగ్గయ్యపేట అర్బన్: దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా రాష్ట్రంలో భారీగా సామాజిక పింఛన్లు పంపిణీచేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తెలిపారు. పెన్షన్ల వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణంలో నూతనంగా మంజూరైన 159 మంది లబ్ధిదారులకు ఉదయభాను పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెన్షన్ల పంపిణీలో పారదర్శకత, కచ్చితత్వం, వివక్ష లేని విధానాన్ని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్నారని తెలిపారు. రాజకీయాలు, కులమతాలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా పింఛన్లు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు చెప్పిన విధంగా రూ.2 వేల నుంచి పెంచుకుంటూ రూ.3 వేల చొప్పున పింఛన్లు ఇస్తామన్న హామీ మేరకు.. ఈ నెల నుంచి రూ.2,750 చొప్పున పింఛన్లు ఇస్తారని వివరించారు. నియోజకవర్గంలో ప్రస్తుతం 41,252 మంది పింఛన్ లబ్ధిదారులు ఉండగా, కొత్తగా 1,035 మందికి పింఛన్లు మంజూరయ్యాని పేర్కొన్నారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు రాఘవేంద్ర, తుమ్మల ప్రభాకర్, హఫీజున్నీసా, మునిసిపల్ కమిషనర్ శివకోటేశ్వరరావు, ఆవాల భవానీప్రసాద్, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, పందుల రోశయ్య, గింజుల్లి వెంకట్రావు, దువ్వల రామకృష్ణ, పూసాల పుల్లారావు, ఖాదర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే జీవితాల్లో వెలుగులు

కంచికచర్ల: బడి బయట ఉన్న పిల్లల జీవితాల్లో వెలుగులు నిండాలంటే వెంటనే వారిని పాఠశాలల్లో చేర్చాలని తల్లిదండ్రులకు ఎంఈఓ లావుడ్యా చిట్టిబాబు సూచించారు. కంచికచర్ల జంగాలకాలనీలో బడి బయట ఉన్న పిల్లల వద్దకు ఆయన బుధవారం వెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చారని, పుస్తకాలు, బ్యాగులు, షూ, టై, రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని వివరించారు. అమ్మ ఒడి పథకం ద్వారా పిల్లల చదువుకు ఆర్థిక సాయం అందిస్తున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని సూచించారు. హైస్కూలుకు వెళ్లేందుకు జాతీయ రహదారి దాటాల్సి రావడంతో పిల్లలను బడికి పంపడంలేదని ఎంఈఓకు తల్లిదండ్రులు తెలిపారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఎంఈఓ చిట్టిబాబు పేర్కొన్నారు. హైస్కూల్ హెచ్‌ఎం ప్రసాద్, సీఆర్పీ కనకరాజు పాల్గొన్నారు.

బ్రెయిలీ లిపి అంధులకు వరం

నందిగామ: అంధులకు బ్రెయిలీ లిపి ఒక వరమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. స్థానిక నెహ్రూ నగర్‌లోని భవిత డే కేర్ సెంటర్‌లో బుధవారం బ్రెయిలీ డే వేడుకలను నిర్వహించి బ్రెయిలీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. అంధులు చదువుకునేందుకు, వారు కూడా ఉన్నత స్థానాలు పొందేందుకు, ఉద్యోగాల్లో స్థిరపడేందుకు బ్రెయిలీ లిపి ఎంతగానో దోహద పడుతోందని, వారి కంటి వెలుగుగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు శారద, కె.వి.ఎస్.మల్లేశ్వరరావు, సీజీవీ కె.అనూష తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పల ఇరుముడులు



వీరులపాడు: అయ్యప్ప దీక్షా స్వాముల ఇరుముడుల సందర్భంగా మండలంలోని నరసింహారావుపాలెం గ్రామం అయ్యప్ప నామ స్మరణతో మార్మోగింది. గ్రామంలోని కోదండ రామచంద్ర స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్ప ఇరుముడులను ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన 21 మంది అయ్యప్ప మాల ధరించారు. మండల దీక్ష పూర్తవడంతో ఆలయ అర్చకుడు రాజేష్, కేరళ గురు స్వామి పద్మనాభన్ నంబూద్రి అయ్యప్పమాలధారులకు ఇరుముడులు కట్టారు. అనంతరం అయ్యప్ప భక్తులు శబరిమలకు బయలుదేరి వెళ్లారు.

సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోండి

జగ్గయ్యపేట అర్బన్: ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధిని అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు సద్వినియోగం చేసుకోవా లని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సూచించారు. పట్టణానికి చెందిన షేక్ పర్వీన్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.32 వేలు, మన్నె అప్పారావుకు రూ.20 వేలు, ప్రొద్దుటూరి శ్రీనుకు రూ.15 వేల చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కేడీసీసీబీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు సాధుపాటి రాజు, దువ్వల రామకృష్ణ, నంబూరి రవి తదతరులు పాల్గొన్నారు.

వీఆర్వోలు అందుబాటులో ఉండాలి

వీరులపాడు: వీఆర్వోలు ఆయా గ్రామాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని తహసీల్దార్ విక్టర్ బాబు ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయన వీఆర్వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. వీఆర్వోలు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. వారి పని తీరుపై ఫిర్యాదులు అందితే సహించేది లేదని హెచ్చరించారు.

90 శాతం పింఛన్‌ల పంపిణీ

చిల్లకల్లు(జగ్గయ్యపేట): మండలంలోని 21 పంచాయతీల్లో మూడు రోజులుగా 90 శాతం మందికి వైఎస్సార్ పెన్షన్ కానుక అందజేసినట్లు ఎంపీడీఓ జయచంద్ర బుధవారం తెలిపారు. అన్ని గ్రామాల్లో ఈ నెల ఒకటి నుంచి గ్రామ వలంటీర్‌లు ఇంటింటికీ వెళ్లి పింఛన్‌లు అందిస్తున్నారని పేర్కొన్నారు. పెరిగిన పింఛన్‌తో కలిసి రూ.2,750 చొప్పున పెన్షన్ కానుక అందిస్తున్నారని వివరించారు. పింఛన్‌ల వారోత్సవాల్లో భాగంగా ఈ నెల ఆరో తేదీన చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన 268 పింఛన్‌లను లబ్ధిదారులకు పంపిణీచేస్తామని తెలిపారు.

జస్విక్ శ్రేయాన్‌కు అభినందనలు

నందిగామ టౌన్: చెన్నైలో నిర్వహించిన ఎక్స్‌ట్రార్డినరీ గ్రాస్పింగ్ పవర్ జీనియస్ కిడ్స్ విభాగంలో చిన్నారి గరికపాటి జస్విక్ శ్రేయాన్ బంగారు పతకం పొందడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహనరావు అన్నారు. అవార్డు సాధించిన చిన్నారిని చందర్లపాడులో బుధవారం అభినందించారు. అనంతరం చిన్నారి తల్లిదండ్రులైన చందర్లపాడు ఎస్ఐ రామకృష్ణ దంపతులను ఆయన ఘనంగా సత్కరించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ వెలగపూడి వెంకటేశ్వరరావు, నాయకుడు వై.ఎస్.ఎన్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నందిగామ సమగ్రాభివృద్ధికి కృషి

నందిగామ టౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నందిగామ పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు తెలిపారు. పట్టణంలోని ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది వార్డుల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆయన బుధవారం రాత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ.. సచివాలయ నిర్మాణానికి ముఖ్యమంత్రి రూ.20 లక్షలు మంజూరు చేసి పట్టణాభివృద్ధికి సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. రూ.40 లక్షలతో వార్డుల్లో సీసీ డ్రెయిన్‌లు, సిమెంట్ రోడ్లు, తదితర పనులకు శంకుస్థాపనలు చేశామని పేర్కొన్నారు. నగర పంచాయతీ కమిషనర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, నాయకులు దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, మాడుగుల నాగరత్నం, గుడివాడ సాంబశివరావు, విశ్వనాథపల్లి వాణి, కోలేటి నాగరాణి, పాకాలపాటి కిరణ్, తానూరి రాము తదితరులు పాల్గొన్నారు.